ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల
జిల్లా వార్తలు
5★★★
సోమవారం 6 జనవరి 2025



కమనీయం.. రాధాకృష్ణుల కల్యాణం

ఎల్లారెడ్డిపేట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలోని గీతా మందిరంలో రాధాకృష్ణుల కల్యాణ మహోత్సవాన్ని ఆదివారం కమనీయంగా నిర్వహించారు. పురోహితుడు రాచర్ల రఘురామశర్మ ఆధ్వర్యంలోని ప్రత్యేక పూజలు చేశారు. రాధాకృష్ణుల ఉత్సవమూర్తులను మహిళలు కోలాటాల మధ్య వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం వేద మంత్రోచ్చరణల మధ్య రాధాకృష్ణుల కల్యాణాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి తిలకించారు.



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

అవనిపై హరివిల్లు

- ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ముత్యాల ముగ్గుల సందడి
- జిల్లా కేంద్రంలో ఉత్సాహంగా సాగిన ముగ్గుల పోటీలు
- బహుమతులు పొందిన మనుశ్రీ, రూపిక, కల్పన
- బహుమతులు అందజేసిన సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి, ప్రిన్సిపాల్ రాజురెడ్డి
- మెరిసిన రంగవల్లులు చూడడానికి తరలివచ్చిన మహిళలు



మొదటి బహుమతి అందుకుంటున్న దబ్బెడ మనుశ్రీ



రెండో బహుమతి అందుకుంటున్న ఎలిగేటి రూపిక



మూడో బహుమతి అందుకుంటున్న గుంట కల్పన

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

అవనిపైహరివిల్లు కనువిందు చేసింది. సప్తవర్ణాలతో మహిళలు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. జిల్లా కేంద్రంలోని మెహెర్‌నగర్‌లో ఆదివారం శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రాంగణంలో ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు గార్డెనింగ్ పార్ట్‌నర్ క్రాఫ్ట్‌వారి ఫర్‌ఫెక్ట్. ప్యాషన్ పార్ట్‌నర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) పోటీలు ఉత్సాహంగా సాగాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చి చుక్కలన్నీ ముగ్గులయ్యే విధంగా రంగవళ్లులను తీర్చిదిద్దారు. ముగ్గులు వేయడానికి ఒకరినొకరు పోటీ పడ్డారు. సప్త వర్ణాలతో తెలంగాణ సంప్రదాయలు ఉట్టిపడేలా వేసినముగ్గులు శోభను ఇచ్చాయి. విభిన్న ఆకృతులతో పాటు సంక్రాంతి సంప్రదాయాలను ఉట్టిపడే విధంగా అలంకరించారు. ముగ్గుల పోటీలకు 32 మంది మహిళలు, వారి సహాయకులుగా మరో 30 మంది హాజరయ్యారు. విజేతలకు సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి, కో స్పాన్సర్ శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ పల్లె రాజురెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పి.ఉమ, ఆంధ్రజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ టీవీ నారాయణ బహుమతులను అందజేశారు. వింధ్య, రజని, అనూష న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

విజేతలు వీరే..

ఎంతో ఆసక్తిగా సాగిన ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతిని దబ్బెడ మనుశ్రీ (ముస్తాబాద్), ద్వితీయ బహుమతిని ఎలిగేటి రూపిక, తృతీయ బహుమతిని గుంట కల్పన (సిరిసిల్ల), కన్సొలేషన్ బహుమతులను పి.సిరి, డి.వెంకటలక్ష్మీ, ఎం.సునీత, ఎం.భార్గవి, డి.శ్రీలత గెలుచుకున్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.6 వేలు, రూ.4 వేలు, రూ.3 వేలతోపాటు జ్ఞాపికలు, సరిఫికెట్లు అందజేశారు. కన్సొలేషన్ బహుమతులుగా రూ.500 నగదుతో పాటు జ్ఞాపిక, సర్టిఫికెట్ అందించారు. అదేవిధంగా పాల్గొన్నవారందరికీ జ్ఞాపికలు, సర్టిఫికెట్లను అందజేశారు.

చిత్రాలు 7, మిగతా 8లో



ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు



ముగ్గుల పోటీలను తిలకిస్తున్న స్థానికులు



ముగ్గు వేస్తున్న మహిళ

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు

వీర్నపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వీర్నపల్లి మండలం అడవిపదిరలో ఆదివారం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క, కేవీపీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు, ఆయా కుల సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో నేటి యువత ముందుకు వెళ్లాలన్నారు. అంతకుముందు నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య నివాళులర్పించారు. కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎడ్ల సాగర్, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, ఏఎంసీ చైర్మన్ రాములు నాయక్, ఎల్లారెడ్డిపేట ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, బీఎస్పీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్, మాజీ జడ్పీటీసీ లక్ష్మణ్ రావు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య పాల్గొన్నారు.

బీజేపీ సిరిసిల్ల పట్టణ అధ్యక్ష పదవికి 13 నామినేషన్లు

సిరిసిల్ల రూరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల పట్టణ బీజేపీ అధ్యక్ష పదవి కోసం 13 నామినేషన్లు దాఖలయ్యాయి. ఆదివారం పట్టణంలోని ఆర్య వైశ్య సంఘం భవనంలో సిరిసిల్ల పట్టణ కమిటీ ఎన్నికల ఇన్‌చార్జి, గంభీరావుపేట మండల సెస్ మాజీ డైరెక్టర్ కొక్కు దేవేందర్ యాదవ్ నామినేషన్లు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంటరీ కో-కన్వీనర్ ఆడెపు రవీందర్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కరెడ్ల మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శీలంరాజు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి గౌడ వాసు, కౌన్సిలర్ బోల్గం నాగరాజుగౌడ్, మ్యానరాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భూమిలేని వ్యవసాయ కూలీలను ఆదుకుంటాం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రుద్రంగి మండలం మానాలలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డితో కలసి విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం కేవలం రూ. 10 వేల రైతు బంధు ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.12 వేల చొప్పున రైతులందరికీ పెట్టుబడి సాయం చెల్లించాలని నిర్ణయం తీసుకుందని అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి ఈ జనవరి 26 నాటికి 75 సంవత్సరాలు పూర్తవుతోందని, రిపబ్లిక్ డే ఉత్సవాల రోజు నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమం చేపట్టిందన్నారు. ఏడాదికి రూ.12 వేలు నగదు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్‌లు తర్రె ప్రభలత మనోహర్, అల్లూరి మానస, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, జక్కు వంశీ, జక్కు మోహన్, ఇప్ప మహేష్, గోపిడి రవీందర్, లక్ష్మణ్, లింగారెడ్డి, రమేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మహాశివరాత్రి జాతర వైభవంగా నిర్వహించాలి



దేవాదాయశాఖ కమిషనర్‌తో చర్చిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ఆలయ ఆవరణలో భక్తుల సందడి

వేములవాడ కల్చరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతరను వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్‌కు సూచించారు. రాజన్న దర్శనానికి వచ్చిన కమిషనర్‌ను ఆది శ్రీనివాస్ కలిశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గతంలో ఏర్పాటు చేసిన వీటీడీఏ సమావేశంలో తీర్మానం చేసిన అంశాలపై చర్చించారు. అభివృద్ధి పనుల్లో ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని సూచించారు.

రాజన్న సేవలో దేవాదాయశాఖ కమిషనర్ శ్రీధర్

వేములవాడ రాజరాజేశ్వరస్వామిని దేవదాయశాఖ కమిషనర్ శ్రీధర్ ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామివారికి కోడెమొక్కును చెల్లించుకున్నారు. ఆలయ కల్యాణమండపంలో అర్చకులు ఆశీర్వచనం, ఆలయ ఈవో వినోద్‌రెడ్డి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈఈ రాజేష్, డీఈ మహిపాల్, ఏఈవో శ్రావణ్, ఆలయ సూపరింటెండెంట్ తిరుపతిరావు, వెంకటప్రసాద్, రాజేందర్, శ్రీకాంతచారి, సింహచారి ఉన్నారు.

వేములవాడలో భక్తుల రద్దీ

వేములవాడ రాజరాజేశ్వరస్వామి క్షేత్రం ఆదివారం భక్తులతో రద్దీగా మారింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు పార్వతీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. రాజన్నకు అత్యంత ప్రీతి పాత్రమైన కోడెమొక్కు చెల్లించుకున్నారు. ధర్మదర్శనం క్యూలైన్‌లోని భక్తులకు సుమారు గంటకుపైగా సమయం పట్టింది. కోడె మొక్కు క్యూలో భక్తులు బారులుదీరారు. అనంతరం బద్దిపోచమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి ఒడి బియ్యం పోస్తూ నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

- మరొకరి తీవ్ర గాయాలు



సంపత్ (ఫైల్)

జమ్మికుంట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట పట్టణంలో ఆదివారం ఉదయం మోపెడ్‌ను ఓ కారు ప్రమాదవశాత్తు ఢీకొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతినగర్‌కు చెందిన గుడికందుల సంపత్ (55) తన మోపెడ్‌పై పెద్దంపల్లి గ్రామానికి చెందిన స్నేహితుడు రాజయ్యను తీసుకుని పనికి వెళ్తున్నాడు. ఇదే సమయంలో జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చెందిన వైద్యురాలు తనకారులో హుజూరాబాద్ నుంచి జమ్మికుంటకు వస్తోంది. పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్ సమీపంలోకి రాగానే అవతలి వైపు నుంచి వస్తున్న సంపత్ తన వాహనాన్ని ఒక్కసారిగా యూటర్న్ చేశాడు. ప్రమాదవశాత్తు కారు మోపెడ్‌ను ఢీకొట్టింది. కిందపడిన రాజయ్య కాలు విరిగింది. సంపత్ తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎమ్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సంపత్ మృతి చెందాడు. రాజయ్య చికిత్స పొందుతున్నాడు. సంపత్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సీఐ వరంగంటి రవికుమార్ తెలిపారు.

రోడ్డుప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



మాశెట్టి అశోక్(ఫైల్)

తిమ్మాపూర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా వెంకట్రావుపేట గ్రామ సమీపంలో పదిరోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాశెట్టి అశోక్(65) అనే వ్యక్తి ఆదివారం చికిత్సపొందుతూ మృతి చెందాడు. మండలంలోని మహాత్మానగర్ గ్రామానికి చెందిన పోలవేణి గట్టుబాబు, అతడి భార్య మంగ(50), సోదరి మాశెట్టి అహల్య, బావ అశోక్‌తో కలిసి డిసెంబరు 26న వేములవాడలో ఓ శుభకార్యానికి హాజరయ్యారు. తిరిగి కారులో ఇంటికి వస్తున్న క్రమంలో బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లి వద్ద రోడ్డుపై నిలిపి వున్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మంగ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది.

గట్టుబాబు, మాశెట్టి అశోక్, అహల్య తీవ్రంగా గాయపడ్డారు. ఇందులో గట్టుబాబు పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ గత నెల 28వ తేదీన గట్టుబాబు మృతి చెందాడు. గాయపడిన మాశెట్టి అశోక్, అహల్యా కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. మాశెట్టి అశోక్(65) చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. అశోక్ భార్య అహల్య ఆస్పత్రిలోనే చికిత్స పొందుతుంది. పది రోజుల వ్యవధిలో బావ, బావమరుదుల కుటుంబాల్లో ముగ్గురు మృతిచెందడంతో బంధువుల్లో విషాదం నెలకొంది.

పతంగులతో జర పైలం..

- సంక్రాంతి సీజన్‌లో పిల్లలు, యువకుల సందడి
- గాలిపటం ఎగరవేసేందుకు చైనా మాంజా విరివిగా ఉపయోగం
- మాంజా... మనుషులు, పక్షులకు ప్రమాదకరం





కరీంనగర్ క్రైం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ వచ్చిందంటే పతంగులు ఎగురవేసేందుకు పిల్లల, యువకులు ఉత్సాహం చూపుతుంటారు. సంక్రాంతి సెలువుల్లో పిల్లల ప్రతీ ఇంట పతంగులు ఎగురవేస్తూ సంబురాలు చేసకుంటుంటారు. కొన్ని సందర్భాల్లో యువకులు, పిల్లలు పతంగుల ఎగురవేతలో పోటీలు కూడా పెట్టుకుంటారు. సంక్రాంతి సమయంలో ఆకాశం రంగురంగుల గాలిపటాలతో కళకళలాడుతుంటుంది. ఈ పతంగు లతో జర పైలంగా ఉండాల్సిన అవసరం ఉంది. సాధారణ పతంగుల దారంతో ప్రమాదం ఏమీ లేనప్పటికీ చైనా మాంజాలు మనుషలకు, పక్షులకు ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. ముఖ్యంగా చైనా మాంజాను వాడకపోవటం మంచిదని అటవీశాఖ, పోలీసుశాఖల అధికారులు, పక్షి ప్రేమికులు అంటు న్నారు. పతంగి ఎగురవేసేందుకు వినియో గిస్తున్న నిషేధిత చైనా మాంజా గాలిలో ఉన్నప్పుడు, చెట్లకు చిక్కుకున్న సమయంలో దారిన వెళ్లే ద్విచక్రవాహనదారుల మెడకు చుట్టుకోవడం, పక్షుల రెక్కలకు చుట్టుకోవడంతో మెడ, రెక్కలు తెగి తీవ్రరక్తస్రావంతో మరణాలు సంభవిస్తాయి. ఇటీవల భద్రాచలం, జనగాం ప్రాంతాల్లో రెండు మూడు సంఘటనలు చోటు చేసుకున్నాయి. కొంతమంది మరీ పోటీలు పెట్టుకుని గాలిపటాలు గాల్లో ఎక్కువ ఎత్తులో ఎగురవేసేందుకు చైనా మాంజా దారం ఉపయోగిస్తారు. మాంజాకు గాజు పొడి లేదా ప్లాస్టిక్ అద్ధి ధృడంగా తయారు చేస్తున్నారు.

● మాంజాపై నిషేధం ఉన్నా..

మాంజా కారణంగా పెద్దసంఖ్యలో పక్షులు, మనుషులు తీవ్రగాయాల పాలవటం, కొన్ని సందర్భాల్లో మరణాలు సంభవిస్తుండటం కారణంగా రాష్ట్రంలో చైనా మంజా, గాజు పొడి అద్దిన మాంజాల అమ్మకంపై నిషేధం విధించారు. అయినప్పటికీ మార్కెట్‌లో విక్రయాలు జరుగుతున్నాయి. చైనా మాంజాపై అవగాహనలేని పిల్లలు దానిని కొనుగోలు చేస్తూ పతంగులు ఎగురవేసేందుకు ఉపయోగిసున్నారు. గతంలో చైనా మాంజాను ఇతర రాష్ట్రాల నుంచి రహస్యంగా తీసుకువచ్చి స్థానికంగా విక్రయించేవారని, ప్రస్తుతం స్థానికంగానే తయారు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. చైనా మాంజాను నైలాన్, సింథటిక్ దారానికి గాజు, ప్లాస్టిక్ పొడి పూసి తయారు చేస్తుంటారు. ఇది సాధారణ దారం కంటే ధృఢంగా, పదునుగా ఉంటుంది. పతంగులు ఎగురవేసిన తర్వాత మాంజాను అలానే వదిలేస్తుండడంతోపాటు కొన్ని సందర్భాల్లో తెగిన గాలిపటం మాంజా ఎక్కడో దూరంగా పడిపోతుంది. మాంజాను తిరిగి సేకరించకుండా అలానే వదిలేస్తుంటారు. పతంగి తెగిన తర్వాత మాంజాతో గాలిలో తేలుతూ ఉంటుంది. కొన్ని సందర్భాల్లో చెట్లు, ఎత్తైన భవనాలకు, టవర్లకు చిక్కుకుంటుంది. ద్విచక్ర వాహనంపై వెళ్లే వారికి గొంతుకు చుట్టుకుంటోంది. చెట్లపై చిక్కిన మాంజా పక్షులకు చుట్టుకుని తీవ్రగాయాలై మరణిస్తున్నాయి. దీంతో మాంజాను ఉపయోగించే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని పక్షుల ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు. మాంజాలు ఉపయోగించవద్దని పోలీసులు, అటవీశాఖ అధికారులు వ్యాపారుల దుకాణాల్లో తనిఖీలు చేస్తున్నా ఫలితం మాత్రం కనిపించడం లేదు.

మాంజాను విక్రయిస్తే చర్యలు...

- షౌకత్ హుస్సేన్, కరీంనగర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

గాలిపటాల ఎగరవేతకు గాజు, ప్లాస్టిక్ పూతతో కూడిన మాంజాను విక్రయిస్తే వ్యాపారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో చైనా మంజా నిషేధం. విక్రయాలు చేపడితే ఫారెస్ట్ యాక్టు ప్రకారం ఏడు సంవత్సరాల జైలుశిక్ష ఉంటుంది. గాజు పొడి, ప్లాస్టిక్‌తో తయారు చేసిన మాంజాతో మనుషులతోపాటు పక్షులకు కూడా ప్రమాదకరం. కరీంగనర్‌లో మాంజా విక్రయాలు జరపకుండా తనిఖీలు నిర్వహిస్తూ వ్యాపారులను హెచ్చరిస్తున్నాం. చైనా మాంజాను ప్రజలు ఉపయోగిస్తూ సంక్రాంతి పండుగ వేళ ఇబ్బందులపాలు కావద్దు. ఎక్కడైనా చైనా మాంజా విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసిస్తే వెంటనే సమాచారం అందించాలి.

కిలో గంజాయి పట్టివేత

- నలుగురి అరెస్టు

పెగడపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పెగడపల్లి మండలంలోని నార్సింహునిపేట శివారులో ఆదివారం నలుగురు వ్యక్తుల నుంచి కిలో గంజాయి స్వాధీనం చేసుకుని నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రవికిరణ్ తెలిపారు. నార్సింహునిపేట గ్రామశివారులో నలుగురు వ్యక్తుల వద్ద నిషేధిత గంజాయి ఉన్నట్లు అందిన పక్కా సమాచారం మేరకు పెగడపల్లి ఎస్‌ఐ రవికిరణ్ స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి దాడి నిర్వహించి కిలో గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారివద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నలుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రవి కిరణ్ తెలిపారు.

మల్యాలలో గుడిసెలు దహనం

ఇల్లందకుంట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన గీత కార్మికులు తాటి వనంలో వేసుకున్న గుడెసెలను గుర్తుతెలియని వ్యక్తులు దహనం చేశారు. శనివారం సాయంత్రం కార్మికులు తాటివనం నుంచి ఇంటికి వెళ్లారు. ఆదివారం ఉదయం వచ్చేసరికి గుడిసెలు పూర్తిగా కాలిపోయాయి. గుర్తుతెలియని వ్యక్తులు కాల్చివేశారని పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు కార్మికులు తెలిపారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు

కొడిమ్యాల, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన రాచకొండ రాజేందర్ అనే వ్యక్తి తన విధులకు ఆటంకం కలిగించాడని కానిస్టేబుల్ రాకేష్ ఫిర్యాదు మేరకు కొడిమ్యాల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై సందీప్ ఆదివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు శనివారం రాత్రి కొడిమ్యాల బస్టాండ్ సమీపంలో పది గంటల ప్రాంతంలో ఎస్సై, పోలీసులు వాహన తనిఖీలో భాగంగా డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో రాజేందర్ తన వాహ నాన్ని వేగంగా నడుపుతూ కిందపడిపోయాడు. అతడిని పరీక్షించగా పోలీసుల మీదికి దురుసుగా ప్రవర్తించినట్లు ఎస్సై తెలిపారు. కానిస్టేబుల్ రాకేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

భూమి కోసం పొలంలో కూర్చుని రైతు నిరసన



పొలంలో కూర్చుని నిరసన తెలుపుతున్న రైతు గట్టయ్య

హుజూరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని దమ్మక్కపేట గ్రామంలో తనకు చెందాల్సిన రెండున్నర గుంటల భూమి వెంటనే ఇవ్వాలని ఆదివారం బరిగే గట్టయ్య అనే రైతు పొలంలో కూర్చొని నిరసన తెలిపాడు. గట్టయ్య తెలిపిన వివరాల ప్రకారం.. దమ్మక్కపేటకు చెందిన గట్టయ్య తండ్రి 20ఏళ్ల క్రితం ఓ వ్యక్తి నుంచి 20 గుంటల భూమి కొనుగోలు చేశాడు. అప్పటి నుంచి భూమి సాగు చేసుకుంటున్నారు. కాగా భూమి తక్కువగా ఉందనే అనుమానంతో గట్టయ్య హుజూరాబాద్ తహసీల్దార్‌కు భూమి కొలత కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఈ మేరకు సర్వేయర్‌తో కొలతలు చేపట్టారు. రెండున్నర గుంటల భూమి పక్కనే ఉన్న రైతు సమ్మిరెడ్డి పొలంలో ఉన్నట్లు అధికారులు తేల్చారు. ఆ సమయంలో పంట వేసి ఉంది. పంట కోత పూర్తయ్యాక ఆ భూమిని వదిలేస్తానని చెప్పిన సమ్మిరెడ్డి ఏడాది దాటినా పట్టించుకోక పోవడంతో గట్టయ్య ఆదివారం నిరసన చేపట్టాడు. రెండున్నర గుంటల భూమి ఇచ్చేంతవరకు నిరసన కొనసాగిస్తానని గట్టయ్య తెలిపాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నారు.

కొండగట్టుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల పాదయాత్ర

● అంజన్న ఆలయంలో డిమాండ్ల అమలుకు పూజలు



కొండగట్టుకు పాదయాత్రగా వస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

మల్యాల, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తమను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని సమగ్రశిక్ష ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇరవై అయిదు రోజులుగా డిమాండ్ల సాధన కోసం చేస్తున్న ధర్నాలో భాగంగా ఉమ్మడి కరీనంనగర్ జిల్లాకు చెందిన సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆదివారం జగిత్యాలలోని తహసీల్ చౌరస్తా నుంచి కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం వరకు మహాపాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ డిమాండ్లు ప్రభుత్వం అంగీకరించేలా చూడాలని స్వామి వారికి పూజలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి గతంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని స్వామి అంజన్నకు వినతిపత్రం అందజేశారు. జగిత్యాల, కరీంనగర్, సిరిసిల్లా, పెద్దపెల్లి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన సమగ్ర శిక్ష ఉద్యోగులు మహాపాదయాత్రలో పాల్గొన్నారు

మతాంతర వివాహ చిచ్చు

జమ్మికుంట రూరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి వాడకు చెందిన ఓ ఇంట్లో మతాంతర వివాహం చిచ్చు రేపింది. కూతురు మతాంతర వివాహం చేసుకోగా ఓ తండ్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎండీ కలీం (45) కుమార్తె ఈ నెల 2న మతాంతర వివాహం చేసుకుంది. దీంతో తండ్రి కలీం మనస్తాపానికి గురయ్యాడు. శనివారం తెల్లవారుజామున పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ ఆదివారం మృతి చెందాడు. కలీం భార్య సహేదా సుల్తానా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సీఐ వరంగంటి రవికుమార్ తెలిపారు.

అంత్యక్రియలకు వెళ్లి వస్తూ మహిళ మృతి

హుజూరాబాద్‌రూరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): అంత్యక్రియలకు వెళ్లి వస్తూ ఓ మహిళ రోడ్డు ప్రమాదానికి గురికాగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శంకరపట్నం మండలం కల్వల గ్రామానికి చెందిన గాజుల ఓదమ్మ(68) అనే మహిళ శనివారం జూపాక గ్రామంలో అంత్యక్రియ లకు హాజరైంది. తిరిగి ఇంటికి వెళ్లేందుకు రాంపూర్ గ్రామంలోని జూపాక క్రాస్ రోడ్డు వద్దకు చేరుకుంది. ఈ క్రమంలోనే శంకరపట్నం మండలం మొలంగూరు గ్రామానికి చెందిన కాజా కలీంఉల్లా కారు అతివేగంగా వచ్చి ఓదమ్మను ఢీకొట్టింది. ఆమెకు తీవ్రగాయాలు కావడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్సపొందుతూ రాత్రి మృతి చెందింది. ఓదెమ్మ కుమారుడు సర్వేశ్వర్ ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తిరుమల్‌గౌడ్ తెలిపారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

జమ్మికుంట రూరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామ మానేరు పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో ఆదివారం పోలీస్‌లు పట్టుకున్నారు. అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్లను స్వాధీనం చేసుకోని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ యజమానులు రంజిత్, రజనీకాంత్, రాజు, శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరంగంటి రవికుమార్ తెలిపారు.

తెలంగాణ సంస్కృతి గొప్పది

- తెలుగు విశ్వవిద్యాలయ ఉపకులపతి నిత్యానందరావు



మిడ్ మానేరు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

కరీంనగర్ కల్చరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి గొప్పదని తెలుగు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య వెల్దండి నిత్యానందరావు అన్నారు. కరీంనగర్‌లో ఆదివారం శరత్ సాహితీ కళా స్రవంతి రజతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఒక సాహిత్య సంస్థ రజతోత్సవాలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సంస్థ పక్షాన ఆరు పుస్తకావిష్కరణలు జరిగాయి. మూడు సాహిత్య పురస్కారాలు అందజేశారు. సబ్బని సమీక్షలు-విమర్శలు పుస్తకాన్ని కల్‌బుర్గి కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బట్టు సత్యనారాయణ పుస్తకాన్ని ఆవిష్కరించగా సబ్బని రాసిన అవ్వ ది మదర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. సబ్బని ఛార్‌ధామ్ యాత్ర పుస్తకాన్ని జాతీయ స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం అధ్యక్షుడు బోయినపల్లి హనుమంతరావు ఆవిష్కరించారు. సబ్బని మౌన సముద్రం పుస్తకాన్ని సమాజ సేవకుడు కొండూరు జగన్మోహనరావు ఆవిష్కరించగా అవ్వ పుస్తక ఫ్రెంచ్ అనువాద పుస్తకాన్ని అరసం జిల్లా అధ్యక్షుడు గులాబీల మల్లారెడ్డి, అవ్వ పుస్తక జపనీస్ భాషానువాద పుస్తకాన్ని డాక్టర్ మచ్చ హరిదాసు ఆవిష్కరించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి సంకేపల్లి నాగేంద్రశర్మ రాసిన మిడ్ మానేరు పుస్తకాన్ని ఆచార్య వెల్దండి నిత్యానందరావు ఆవిష్కరించారు.

కాగా బెంగాలీ రచయిత్రి కాబేరి ఛటోపాధ్యాయకు సబ్బని నాగమ్మ-మల్లేశం స్మారక సాహిత్య పురస్కారాన్ని, ఆచార్య వెల్దండి నిత్యానందరావుకు సంకేపల్లి కాంతయ్య-కమలమ్మ స్మారక సాహిత్య పురస్కారాన్ని, సంస్థ పక్షాన డాక్టర్ పి రమేశ్ నారాయణకు అనువాద పురస్కారాన్ని అందజేశారు. డాక్టర్ సబ్బని రాసిన సమీక్షలు-విమర్శలు గ్రంథాన్ని కొండూరు జగన్మోహన్‌రావుకు, నాగేంద్రశర్మ రాసిన మిడ్ మానేరు కవిత్వాన్ని జర్నలిస్ట్ పిఎస్ రవీంద్ర దంపతులకు అంకితమిచ్చారు. కార్యక్రమంలో ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, తండ హరీశ్‌గౌడ్, మానస ఆర్ట్ థియేటర్ కార్యదర్శి రఘుశ్రీ, పీఎస్ రవీంద్ర, మాడిశెట్టిగోపాల్, కేఎస్ అనంతచార్య, హిందీ రచయితలు సుష్మా త్రిపాఠి, శేఖర్ త్రిపాఠి, డాక్టర్ బొద్దుల లక్ష్మయ్య, డాక్టర్ ఇ భద్రయ్య, రవి, దేవానదం, వైరాగ్యం ప్రభాకర్, నవనీతరావు, రామేశం, సురేందర్ రెడ్డి, అనిల్, లక్ష్మీపతి, రామరాజు పాల్గొన్నారు.

నడక పోటీలో కాలనీ మహిళ ప్రతిభ



కంటెవాడ రాధ

ఫైటింక్లయిన్‌కాలనీ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో కాలనీకి చెందిన కంటెవాడ రాధ తృతీయ స్థానంలో నిలిచి సత్తాచాటింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతున్న 11వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ స్టేట్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మహిళల విభాగంలో జరిగిన నడక పోటీల్లో కండెవాడ రాధ(48) తృతీయ స్థానంలో నిలిచింది. ఐదేళ్లుగా మాస్టర్స్ అథ్లెటిక్‌గా రాణిస్తున్న రాధ జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చింది. జాతీయ స్థాయి పోటీల్లో రాణించిన రాధకు తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ప్రభుకుమార్, జిల్లా అధ్యక్షకార్యదర్శులు పురుషో త్తం, మహేందర్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

ఘనంగా కొరాయి ఉత్సవం

- వనమహోత్సవంలో పాల్గొన్న భక్తులు



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

కోరుట్ల రూరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ధనుర్మాసం సందర్భంగా కొరాయి ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేంకటేశ్వర దేవాలయం ఆధ్వర్యంలో వెంకటాపూర్ గ్రామశివారులోని వ్యవసాయ క్షేత్రంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పంచామృత అభిషేకం నిర్వహించి వేడుకలను జరిపారు. ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి కల్యాణం జరిపారు. అనంతరం భక్తులకు కొత్త సురేష్-స్వరూప దంపతులు అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఈవో విక్రం ఆలయ ప్రధాన అర్చకుడు బీర్నంది నరిసింహాచారి వామన్, దేవాలయ సిబ్బంది నర్సయ్య, వెంటా పూర్ మాజీ సర్పంచ్ తోట లింగారెడ్డి, వేంకటేశ్వర దేవాలయ చైర్మన్ కటుకం రాజేశం, ఆండాల్ గోష్టి బృందం సభ్యులు పాల్గొన్నారు.

కండక్టర్‌తో ప్రయాణికుడి దురుసు ప్రవర్తన

సుల్తానాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికుడు కండక్టర్, తోటి ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించాడు. హైదరాబాద్ నుంచి మంచిర్యాలకు వెళుతున్న లగ్జరీ బస్సులో ఆదివారం రాత్రి 8గంటల ప్రాంతంలో కరీంనగర్‌లో ఇద్దరు ప్రయాణికులు ఎక్కి గోదావరిఖని టికెట్టు కోసం ఐదు వందల రూపాయల నోటు ఇచ్చారు. నోటు చిరిగిపోవడంతో చెల్లుబాటు కాదని వేరేనోటు ఇవ్వాలని కండక్టర్ సూచించారు. ఈ విషయమై మద్యం మత్తులో ఉన్న ఆ ప్రయాణికుడు, ఆయనతో ఉన్న మరో వ్యక్తి దురుసుగా ప్రవర్తించారని కండక్టర్ నర్సింగం, డ్రైవర్‌తోపాటు ప్రయాణికులు తెలిపారు. దీంతో బస్సును సుల్తానాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే సదరు వ్యక్తులు పోలీసులతో కూడా దురుసుగా ప్రవర్తించడంతో అదుపులోకి తీసుకున్నారు. దాదాపు గంటకు పైగా బస్సు పోలీస్‌స్టేషన్ వద్ద నిలిచిపోయింది. రాత్రి పదిగంటల తర్వాత బస్సు మంచిర్యాలకు పంపించారు.

రేకుర్తి ఆసుపత్రిని సందర్శించిన హైకోర్టు జడ్జి



రేకుర్తి కంటి ఆసుపత్రిని పరిశీలిస్తున్న హైకోర్టు జడ్జి వేణుగోపాల్

భగత్‌నగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రేకుర్తిలోని డాక్టర్ భాస్కర్ మడేకర్ ఉదార నేత్ర వైద్యశాలను రాష్ట్ర హైకోర్టు జడ్జి ఇవి వేణుగోపాల్ ఆదివారం సందర్శించారు. రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి హైకోర్టు జడ్జి వేణుగోపాల్‌కు ఆసుపత్రిలోని పలు విభాగాలను చూపించారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం ఒక లక్ష రూపాయలను హైకోర్టు జడ్జి ఇవి వేణుగోపాల్ అందించారు. మలేసియాలో స్థిరపడిన మలేషియా తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు తెలంగాణకు చెందిన సైదం తిరుపతి ఆసుపత్రి కోసం యాభై వేల రూపాయల విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ప్రకాశ్ హోళ్ల, కోల అన్నారెడ్డి, ముక్క శరత్‌కృష్ణ, మ్యాడం శివకాంత్; బట్టు వినోద్, లయన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల ప్రజలను కలిపేవి క్రీడా మైదానాలే

ధర్మారం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): కుల, మతాలతో సంబంధం లేకుండా అన్నివర్గాల ప్రజలను కలిపేది క్రీడా మైదానాలేనని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని కమ్మరిఖాన్‌పేటలో నిర్వహించిన ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నీలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా టోర్నీలో విజయం సాధించిన అన్నారం జట్టుకు ప్రథమ బహుమతిగా 30 వేల రూపాయల నగదు సొంతంగా అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన కమ్మరిఖాన్‌పేట జట్టుకు 15 వేల నగదుతో పాటు ఇరు జట్లకు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ ఆటలో గెలుపు, ఓటములు సహజమన్నారు. ఓడినవారు నిరుత్సాహ పడకుండా తిరిగి ప్రయత్నిస్తే ఏదోఒకరోజు గెలుపు వరిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు ప్రదానం చేస్తున్న లక్ష్మణ్ కుమార్

లారీ-కారు ఢీ



రోడ్డు పక్కన పొదల్లోకి దూసుకెళ్లిన లారీ

మల్యాల, జనవరి 5(ఆంధ్రజ్యోతి): కరీంనగర్-జగిత్యాల మార్గంలోని మల్యాల క్రాస్ రోడ్డు సమీపంలో ఆదివారం కారు, లారీ ఎదురెదురుగా ఢీకొట్టగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కారులోని బెలూన్లు తెరుచుకోవడంతో అందులోని వ్యక్తులు క్షేమంగా బయట పడ్డారు. లారీ అదుపు తప్పి రహదారి పక్కన పొదల్లోకి దూసుకెళ్లింది. రహదారికి ఇరు వైపులా వాహనాలు నిలిచిపోగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.



కరీంనగర్‌లో.. ప్రథమ బహుమతి పొందిన ముగ్గుతో విజేత కొక్కొండ లహరి



జగిత్యాలలో.. ప్రథమ బహుమతి పొందిన ముగ్గుతో విజేత దుర్గ భవానీ



సిరిసిల్లలో.. ప్రథమ బహుమతి పొందిన ముగ్గుతో విజేత దబ్బెడ మనుశ్రీ

అలరించిన రంగవల్లులు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలు ఆదివారం ఉత్సాహంగా సాగాయి. ఈ పోటీలకు రాష్ట్ర స్థాయి ప్రధాన స్పాన్సర్‌గా సంతూర్, కో స్పాన్సర్ గార్డెనింగ్ పార్టనర్‌గా క్రాఫ్ట్ వారి ఫర్‌ఫెక్ట్, ప్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) సంస్థలు వ్యవహరించాయి. అన్ని జిల్లాల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని చుక్కల ముగ్గులు వేశారు. వివిధ రకాల అంశాలను తీసుకుని అద్భుతంగా ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటారు.

◆ ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్



కరీంనగర్‌లో.. ద్వితీయ బహుమతి పొందిన ముగ్గుతో దుర్గం రేణుక



కరీంనగర్‌లో ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు గంగాధర సీడీపీవో ఎం కస్తూరి, జిల్లా సంక్షేమ శాఖాధికారి కె సబిత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి



కరీంనగర్‌లో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



జగిత్యాలలో.. ద్వితీయ బహుమతి పొందిన ముగ్గుతో తుమ్మనపెల్లి అనీల



సిరిసిల్లలో.. ద్వితీయ బహుమతి పొందిన ముగ్గుతో ఎలిగేటి రూపిక



కరీంనగర్ ముగ్గుల పోటీల స్పాన్సర్ ఎలగందుల వీరేశంకు జ్ఞాపికను అందజేస్తున్న బ్రాంచ్ మేనేజర్ కళ్లెపు సంపత్‌రెడ్డి, ఎడిషన్ ఇన్‌చార్జి జయంత్‌రావు, బ్యూరో చీఫ్ నగునూరి శేఖర్



కరీంనగర్‌లో ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు, స్పాన్సర్ ఎలగందుల వీరేశం, ఆంధ్రజ్యోతి సిబ్బంది



కరీంనగర్‌లో.. తృతీయ బహుమతి పొందిన ముగ్గుతో సత్రం సరిత



జగిత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన మహిళలు



సిరిసిల్లలో ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు



జగిత్యాలలో.. తృతీయ బహుమతి పొందిన ముగ్గుతో నీలం అనూష



జగిత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



సిరిసిల్లలో ముగ్గులు వేస్తున్న మహిళలు



సిరిసిల్లలో.. తృతీయ బహుమతి పొందిన ముగ్గుతో జి.కల్పన

అవనిపై హరివిల్లు



సిరిసిల్లలో ముగ్గులు వేస్తున్న మహిళలు





కన్సోలేషన్ బహుమతులు అందుకుంటున్న సిరి, సునీత





కన్సోలేషన్ బహుమతులు అందుకుంటున్న వెంకటలక్ష్మి, భార్గవి

(5వ పేజీ తరువాయి)

సంస్కృతీసంప్రదాయాలను కాపాడుకోవాలి

సంస్కృతీసంప్రదాయాలను కాపాడుకోవాలని, భవిష్యత్ తరాలవారికి అందించే విధంగా ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ చేస్తున్న కృషి అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి అన్నారు. ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసిన అనంతరం ఆమె మాట్లాడారు. కనుమరుగవుతున్న తెలుగు సంప్రదాయాలను పదిలపరుస్తున్నారన్నారు. సంక్రాంతి పండుగ వచ్చిందంటే మహిళలు కొద్దిపాటి స్థలంలోనైనా ముగ్గులు వేసుకుంటారన్నారు. ముగ్గుల పోటీలతో మన సంస్కృతీ సంప్రాదాయలను గౌరవించే విధంగా ఆలోచనలు కలుగుతాయన్నారు. పోటీకి సహకరించిన స్పాన్సర్లను అభినందించారు. శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ పల్లె రాజురెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఉమ, ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ టీవీ నారాయణ, రిపోర్టర్లు దాసరి దేవేందర్, చింతకింది శ్యాం కుమార్, సిద్దుల మురళి, గడ్డం సత్య నారాయణ రెడ్డి, తూముకుంట శ్రీనివాసరెడ్డి, అమరగొండ కిషన్, పాపగారి యాదగిరి, కంకణాల సాయి శరత్, రాచర్ల రాజు, ఎలిగేటి సూర్యకిరణ్, పిల్లి శ్రీనివాస్, కొడగాని సత్యం, దుంపేటి గౌరీశంకర్, సీహెచ్ మైలారం, అరుణ్‌కుమార్, ఇరుకుల్ల ప్రవీణ్, అడ్వర్టైజ్‌మెంట్ రిప్ సాయి, ఆపరేటర్ అనిల్, స్కూల్ సిబ్బంది షాహీద్, సాయి, అంజనేయులు, బాబు, నవీన్, ప్రణవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి



ముగ్గులను పరిశీలిస్తున్న ఆంధ్రజ్యోతి బృందం

ముగ్గుల పోటీల నిర్వహణ అభినందనీయం

- పల్లె రాజురెడ్డి, ప్రిన్సిపాల్, శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్



మహిళలను ప్రోత్సహిస్తూ ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం. పోటీల్లో గెలుపు, ఓటములు సహజం. నిబంధనల ప్రకారం విజయం ముగ్గురిని వరించినా మిగతా వారు నిరుత్సాహపడకుండా పోటీలను స్ఫూర్తిగా తీసుకోవాలి. మహిళలు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో భాగస్వాములయ్యారు.

మహిళల్లో దాగిన ప్రతిభ వెలుగులోకి..

- పి.ఉమ, వైస్ ప్రిన్సిపాల్



పోటీల ద్వారా మహిళల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ముగ్గుల పోటీలు సృజనాత్మకతకు అద్దం పడుతాయి. ప్రతీ ముగ్గులో ప్రజల జీవన విధానం ప్రతిబింబిస్తుంది. ఏటా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం. మహిళలంతా ఒక చోట చేరి ముగ్గులు వేయడం ఎంతో సందడిగా కనిపించింది.

చాలా సంతోషంగా ఉంది

- దబ్బెడ మనుశ్రీ ప్రథమ బహుమతి



ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలో మొదటి బహుమతి రావడం చాలా సంతోషంగా ఉంది. ప్రతీ సంవత్సరం సంక్రాంతి పండుగ వస్తోందంటే ముగ్గుల పోటీల కోసం ఎదురుచూస్తాం. ముగ్గులు వేయడమంటే ఎంతో ఇష్టం.

వైభవంగా అయ్యప్ప పడిపూజ

సిరిసిల్ల రూరల్, జనవరి5 (అంధ్రజ్యోతి): అయ్యప్ప స్వామి పడిపూజ అదివారం సిరిసిల్లలో వైభవంగా జరిగింది. సిరిసిల్ల పట్టణంలో శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి అలయంలో పడిపూజను గురుస్వామి రాచ విద్యాసాగర్‌స్వామి నేతృత్వంలో నిర్వహించారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన వస్త్రవ్యాపారి ఎలిగేటి నర్సయ్య, ఎలిగేటి శ్రీనివాస్ అయ్యప్ప విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప దీక్షదారులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో గురుస్వామి బల్కి రమేష్‌పూజారి, అలయ పూజారి ప్రశాంత్ తివారీ, గురుస్వాములు పాల్గొన్నారు.

విహార యాత్రకు విద్యార్థులు

సిరిసిల్ల రూరల్, జనవరి 5 (అంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణం శివనగర్‌లోని కుసుమ రామయ్య బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులను ఉపాధ్యాయులు విహారయాత్రకు తీసుకవెళ్లారు. భద్రాచలంతోపాటు పాపికొండల పర్యటన చేపట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లకావత్ మోతీలాల్, ఉపాధ్యాయులుఉన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కార్యవర్గం

రుద్రంగి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రుద్రంగి మండల ఎమ్మార్పీఎస్ మండల కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎనుగందుల బిక్షపతి, రాష్ట్ర నాయకుడు గుండా థామస్ తెలిపారు. అధ్యక్షుడిగా దయ్యాల నారాయణ, ప్రధాన కార్యదర్శిగా మురళి, ఉపాధ్యక్షులుగా తర్రె లింగం, గంగారాజం, కొండయ్య, కార్యదర్శిలుగా గంగారాం, ప్రవీణ్, మునెందర్, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం

రుద్రంగి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నిండు గర్భిణిని 108 అంబులెన్స్‌లో ప్రసవించింది. రుద్రంగికి చెందిన మానసకు నెలల నిండడంతో ఆదివారం పురిటినొప్పులు వచ్చాయి. 108 వాహనంలో కోరుట్ల ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు ఎక్కువకాగా వాహనంలోనే వైద్య సిబ్బంది పురుడుపోశారు. మానస పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లి, బిడ్డను కోరుట్లలో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.

కబ్జా భూమిని ప్రభుత్వానికి ఇవ్వాలి



సిరిసిల్లలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం భూములు అర్హులకు చెందాలని కొందరు తిరిగి ఇస్తున్నారని, బీఆర్ఎస్ భవన్ కబ్జా భూమిని తిరిగి ఇచ్చి కేటీఆర్ వారికి ఆదర్శంగా నిలవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేటీఆర్ మాటాల్లో బేలతనం కనిపిస్తోందని, అడ్వకేట్లను మాట్లాడుతున్నట్లు పేర్కొనడం భూ కుంభకోణం జరిగిందని నిగూడ అర్థాన్ని చెప్పకనే చెప్పారన్నారు సిరిసిల్లలో ప్రైమ్‌టైమ్ లోకేషన్లలో పది రకాల భూములు కబ్జాకు గురైంది వాస్తవం కాదా? అన్ని ప్రశ్నించారు. కేటీఆర్ గుండె మీద చేయివేసుకొని మాట్లాడాలన్నారు. బీఆర్ఎస్ భవన్‌కు ప్రభుత్వం ఇచ్చింది ఎంతా? ఆక్యూపై చేసింది ఎంతో చెప్పాలన్నారు. జిల్లాలో కబ్జా చేసిన వేయి ఎకరాల్లో తమ ప్రభుత్వం దాదాపు 200 ఎకరాలు స్వాధీనం చేసుకుందన్నారు. సిరిసిల్ల ప్రాంతంలోనే దాదాపు వేయి ఎకరాలు ఉంటే మరికాస్తా దూరం వెళ్లే మరో వేయి ఎకరాలు బయటకొచ్చేలా ఉందని ఆరోపించారు. ప్రజల ఆస్తిని కాపడడమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తోందన్నారు. సినీతారలు, కేకే మహేందర్‌రెడ్డితో పాటు తన ఫోన్ కాల్స్ విన్నారని ఆరోపించారు. పత్రికల్లో సర్వేలతోపాటు భూకబ్జా వార్తలు రాస్తూంటే తమకు ఈ భూములు వద్దంటూ క్యూ కడుతుంటే వారిని ఆపడం క్రైం అవుతుందని హెచ్చరించారు. మన్మోహన్‌సింగ్ హయాంలో తెలంగాణ వచ్చిందని ఆయన చనిపోయిన సందర్భంగా అసెంబ్లీలో సంతాప తీర్మానం ప్రవేశ పెడుతున్నట్లు స్పీకర్ కేసీఆర్‌కు ఫోన్ చేస్తే కనీసం ఆరోజు కూడా అసెంబ్లీకి రాలేదన్నారు. వ్యవసాయం చేసుకునే రైతులకే రైతు భరోసా ఇవ్వాలని కమిటీ నిర్ణయించిందని, దరఖాస్తు చేసుకోవాలంటే అది కూడా తప్పుపడుతూ రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి రూ. 12వేల రైతు భరోసాను ఇస్తున్నామని, భవిష్యత్‌లో తప్పనిసరిగా రూ.15 వేలు ఇచ్చే కోణంలో ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, గ్రంథాలయం జిల్లా చైర్మన్ నాగుల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ వెల్మాల స్వరూపతిరుపతిరెడ్డి, టీపీసీసీ సభ్యుడు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, మహిళ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, చేనేత సెల్ జిల్లా అధ్యక్షుడు గోనె ఎల్లప్ప, పీసీసీ మాజీ కార్యదర్శి నర్సయ్య, పద్మశాలి సంఘం సిరిసిల్ల అధ్యక్షుడు సత్యనారాయణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఘనంగా మన్యుసూక్త సహిత శత రుద్రాభిషేకం

వేములవాడ కల్చరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): వేములవాడ బ్రాహ్మణ భాగ్యనగర సమితి ఆధ్వర్యంలో బీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మన్యు సూక్త సహిత శత రుద్రాభిషేకం నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వేములవాడ బ్రాహ్మణ భాగ్యనగర సమితి నూతన క్యాలండర్‌ను ఆవిష్కరించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, దేవాదాయశాఖ కమిషనర్ శ్రీధర్, ఎస్పీ అఖిల్‌మహాజన్, ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి పాల్గొన్నారు.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ

వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా ధనుర్మాసోత్సవాలు

చందుర్తి, జనవరి 5 (అంధ్రజ్యోతి): చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం 21వ రోజున గోదాదేవి అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించారు. అలయ అర్చకులు కందాలై వెంకటరమణాచారి ఆధ్వర్యంలో ప్రతీరోజు వేకువజామున తిరుప్పావై ప్రవచనాలను వినిపిస్తున్నారు. ధనుర్మాస ఉత్సవాల భాగంగా నిత్యం వేకువ జామునే భక్తులు అలయానికి చేరుకొని పూజలు చేస్తున్నారు, మహిళలు మంగళహారతులతో స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 13వ తేదీన వేంకటేశ్వరస్వామి గోదారంగనాయకుల కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. కల్యాణానికి మండల చుట్టూ పక్కల గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు కోరారు.

ఇసుక డంపుల సీజ్

చందుర్తి జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : చందుర్తి మండలంలోని కట్ట లింగంపేట శివారులో ఏడు చోట్ల అక్రమంగా నిల్వ చేసిన దాదాపు 40 ట్రాక్టర్ల ఇసుక డంపులను చందుర్తి ఎస్సై అంజయ్య ఆధ్వర్యంలో ఆదివారం సీజ్ చేశారు. అనంతరం పంచనామ కోసం రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ఎస్సై అంజయ్య మాట్లాడుతూ అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇసుక డంపులు గ్రామానికి చెందిన జలేందర్, దేవయ్య, శ్రీనివాస్‌కు చెందినవిగా గుర్తించినట్లు తెలిపారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

వీర్నపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): వీర్నపల్లి మండల కేంద్రంలో 32 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లకావత్ రాములు నాయక్, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం పంపిణీ చేశారు. తహసీల్దార్ మారుతి రెడ్డి, కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

సిరిసిల్ల రూరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఇప్పపూల దేవేందర్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారానికి 27వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో భాగంగా ఉద్యోగులు నల్లరిబ్బన్లు కట్టుకుని మౌనదీక్ష చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దేవేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్క స్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, మినమమ్ టైమ్ స్కేల్ ఇవ్వాలని అన్నారు. ప్రతీ ఉద్యోగికి జీవిత బీమా రూ.10 లక్షలు, ఆరోగ్య బీమా రూ.10లక్షల సౌకర్యం కల్పించాలని కోరారు. పదవీవిరమణ సమయంలో రూ.25లక్షల బెనిఫిట్స్ కింద మంజూరు చేయాలన్నారు. విద్యాశాఖ, ఇతర శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో వెయిటేజీ కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు బుర్ర జలేందర్, జయలక్ష్మీ, నీరజ, నరేందర్, శ్రీనివాస్, దేవరాజ్, సలీం, వెంకటేష్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట మౌన దీక్ష చేపట్టిన ఉద్యోగులు

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎల్లారెడ్డిపేట, జనవరి5(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని ఆ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతోపాటు గొల్లపల్లిలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణాలకు ఏఎంసీ చైర్‌పర్సన్ సబేరా బేగం, స్థానిక నాయకులతో కలిసి ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా తీయించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తోందని అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అప్పటి మంత్రి కేటీఆర్ అండదండలతో బీఆర్ఎస్ నాయకులు భూకబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజాపాలనలో అధికారులు పూర్తి స్థాయి స్వేచ్ఛతో విధులు నిర్వహిస్తుంటే తప్పుడు కేసులు పెడుతూ కక్ష సాధింపులకు దిగుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొనడం తగదన్నారు. చట్టం ముందు అందరూ సమానమేననే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. చేసిన అక్రమాలకు శిక్ష అనుభవించాలన్నారు. కేటీఆర్ బెదిరింపులకు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భయపడబోరన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ రాంరెడ్డి, ప్యాక్స్ వైస్ చైర్మన్ కృష్ణమూర్తి, నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, గౌస్, లింగాగౌడ్, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, రాజేశం, సుధాకర్, శ్రీనివాస్, బాబు, బాల్‌రెడ్డి, లక్ష్మీబుచ్చాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కేకే మహేందర్‌రెడ్డి

చైనా మాంజ విక్రయిస్తే కఠిన చర్యలు

సిరిసిల్ల క్రైం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): జిల్లాలో చైనా మాంజ విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. గాలిపటాల విక్రయదారులు చైనా మాంజను నిల్వ చేసినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని పేర్కొన్నారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారుచేసే చైనా మాంజలతో మనుషులతో పాటు ఎగిరే పక్షులకు ప్రమాదకరమని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఎల్లారెడ్డిపేట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతు నేపథ్యంలో సోమవారం అక్కపల్లి, రాజన్నపేట, కోరుట్లపేట సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు సెస్ ఏఈ పృథ్వీధర్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. అక్కపల్లి, రాజన్నపేట, అల్మాస్‌పూర్, కోరుట్లపేట, గొల్లపల్లి, బొప్పాపూర్, దుమాల గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఇల్లంతకుంటలో అయ్యప్ప మహాపడి పూజ

ఇల్లంతకుంట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గంగాధర క్షేత్రంలో అయ్యప్పస్వామి మహాపడి పూజను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామివారి విగ్రహానికి అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో పురోహితులు మూగు నాగరాజుశర్మ, అయ్యప్పదీక్షాపరులు గోపాల్‌చారి, బిల్ల రఘు, రవీందర్‌రెడ్డి, ముంజ భూపతి, కట్ట ఎల్లారెడ్డి, చారి, రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్, రామచంద్రం, శ్రీకాంత్, బాలకృష్ణ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

ఇల్లంతకుంట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇల్లంతకుంట మండలంలోని దాచారం గ్రామానికి చెందిన బత్తిని సాగర్ (22) ఆదివారం మృతిచెందాడు. గ్రామస్థుల వివరాల ప్రకారం.. మండలంలోని దాచారం గ్రామానికి చెందిన సాగర్ సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ఉంటూ ఏసీ మెకానిక్‌గా పని చేసేవాడు. వారం రోజుల క్రితం ద్విచక్రవాహనం పైనుంచి కిందపడి గాయపడ్డాడు. హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు.

యూరియా కొరత రాకుండా చూడాలి

వీర్నపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : పంటలను పండించే రైతులకు యూరియా కొరత రాకుండా చూడాలని తహసీల్దార్ మారుతి రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని పీఏసీఎస్ గోదామును గంభీరావుపేట ఏవో సలావుద్దీన్‌తో ఆదివారం తనిఖీ చేశారు. శనివారం రైతులకు యూరియా కొరత ఏర్పడడంతో మూడు లారీలలో 1250 యూరియా బస్తాలను రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. సోమవారం అన్ని గ్రామాల రైతులకు సరఫరా చేస్తామని అల్మాస్పూర్ ప్యాక్స్ సీఈవో చెవుల సతీష్ తెలిపారు.

వరి నాట్లు వేసిన జూనియర్ సివిల్ జడ్జి

సిరిసిల్ల క్రైం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణం పెద్దూరులోని ఓరైతు పొలంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి సృజన మహిళా కూలీలతో కలిసి నాట్లు వేశారు. ఆదివారం పెద్దూరు వైపు నుంచి వెళ్తుండగా సలంద్రి వేణుగోపాల్ అనే రైతు పొలంలో మహిళా కూలీలు నాట్లు వేయడం గమనించారు. అనంతరం మహిళా కూలీలతోపాటు పొలంలోకి దిగి నాట్లు వేశారు.

ఇంటి నిర్మాణ పనుల అడ్డగింతపై బాధితుల నిరసన

ఎల్లారెడ్డిపేట,జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తాము గ్రామ పంచాయతీ అధికారుల అనుమతి మేరకు ఇంటి నిర్మాణ పనుల చేపడుతున్నా సంబంధిత అధికారులు అడ్డుకుంటున్నారని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని బాధితులు శ్రీరామోజీ ప్రేమల ఆమె భర్త సత్యనారాయణ ఆదివారం నిరసనకు దిగారు. గతంలో స్థల వివాదంపై కలెక్టర్‌ను ఆశ్రయిస్తే సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాలని ఆదేశించారని, అధికారులు క్షేత్ర స్థాయి లో విచారణ జరిపారని తెలిపారు. స్థలం తమకే చెందుతుందని కలెక్టర్ స్పష్టం చేశారని పేర్కొన్నారు. వివాదానికి కారణమైన తొమ్మిది మందిపై పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. ఈ విషయంపై ఎంపీవో రాజును వివరణ కోరగా సర్వేకు సంబంధించి ఎలాంటి పత్రం పొందకుండానే ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు మరో వర్గం కలెక్టరేట్‌లో ప్రజావాణిలో ఫిర్యాదు చేసిందని, కలెక్టర్ ఆదేశాలతో సర్వే చేశామని పేర్కొన్నారు. తహసీల్ అధికారుల ధ్రువీకరణ పత్రాన్ని పొందాలని బాధితులకు నోటీసులను అందిస్తే తిరస్కరించారని తెలిపారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గతంలో జారీ చేసిన జీపీ అనుమతిని తాత్కాలికంగా నిలిపి వేశామని ఎంపీవో రాజు వివరించారు.

ఏఎంసీ డైరెక్టర్లకు సన్మానం

చందుర్తి, జనవరి 5 (ఆంధ్ర జ్యోతి) : చందుర్తి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియామకమైన కత్తి శంకర్, మర్రి కృష్ణను ఆదివారం సన్మానం చేశారు. మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు చిలుక దేవరాజము తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

సిరిసిల్ల రూరల్, జనవరి 5 (అంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లో అదివారం పీఆర్టీటీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను డీఈవో జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గన్నమనేని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్, గౌరవ అధ్యక్షుడు నీలి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడు మహేష్, నవీన్, యాదగిరి పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్..

వేములవాడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 సంవత్సర క్యాలెండర్, డైరీని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం వేములవాడలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పర్కాల రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు, ఉపాధ్యక్షుడు గన్నమనేని మహేందర్ రావు, జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

కోనరావుపేట, జనవరి 5 (అంధ్రజ్యోతి) : యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి అన్నారు. కోనరావుపేట మండలం వట్టిమల్లలో రాయల్ చాలెంజర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుం దన్నారు. ప్రజాప్రతినిధులు నరేష్ నాయక్, దేవరాజు, నగేష్‌గౌడ్ ఉన్నారు.

చెట్ల నరికివేత

కోనరావుపేట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన ప్లాంటేషన్‌లో కొంతమంది వ్యక్తులు చెట్లను నరికివేస్తున్నారు. కోనరావుపేట మండలం నిమ్మపల్లి శివారులోని అజ్మీర తండా ప్రాంతంలో అటవీ భూముల్లో అధికారులు కొన్ని రోజుల క్రితం ప్లాని టేషన్‌ను ఏర్పాటు చేయగా చెట్లు ఏపుగా పెరిగాయి. అక్రమార్కులు చెట ్లను నరికివేసి ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి అధికారులు కేసులు నమోదు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మహిళను వేధిస్తున్న వ్యక్తి రిమాండ్

వేములవాడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): వేములవాడ పట్టణానికి చెందిన సయ్యద్ యాకూబ్ బీని వేధించిన సంఘటనలో కోనరావుపేట మండలం మంగళపల్లి మాజీ సర్పంచ్ ఉప్పుల శ్రీనివాస్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు. హైదర్ బీ ఆమె భర్త హైదర్‌పై పెట్టిన కేసులో సహాయం చేస్తానని తెల్ల కాగితాలపై సంతకాలు తీసుకున్నాడని, పోలీసులకు, కోర్టుకు డబ్బులు ఇవ్వాలని బెదిరించి ఆ 30 వేల రూపాయలు తీసుకున్నాడని పేర్కొన్నారు. తనను వేధించాడంటూ యాకుబ్ బీ ఇచ్చిన ఫిర్యాదుతో ఉప్పుల శ్రీనివాస్‌ను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వివరించారు.